నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023
NALGONDA
పేజీలు : 12
PAGES



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తండు సైదులుగౌడ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. చిత్రంలో జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

సీఎం కేసీఆర్ సభలు ఉన్న చోట సాదాసీదాగా..

సూర్యాపేటలో దాఖలు చేయనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్ వేయనున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

బుధవారం కోదాడలో నామినేషన్ వేసిన ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

రేపు ఆఖరు తేదీ.. మిగతా పార్టీల అభ్యర్థులు సైతం సిద్ధం




# నేడు బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు

3లో..

## గులాబీ శ్రేణులతో కలిసి సన్నద్ధం

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కీలక దశకు చేరుకున్నది. ఈ నెల 3న మొదలైన నామినేషన్ల స్వీకరణ 10వ తేదీన ముగియనున్నది. దాంతో ఇవ్వాల, రేపు పెద్దఎత్తున నామినేషన్లు దాఖలు కానున్నాయి. ఇక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులంతా గురువారం నామినేషన్ల దాఖలుకు సిద్ధమయ్యారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నారు. ఇతర అభ్యర్థులు కూడా ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్ల దాఖలుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నల్లగొండ, నకిరేకల్, నాగార్జునసాగర్‌లో సీఎం సభలు ఉన్న నేపథ్యంలో సాదాసీదాగా, మిగతా చోట్ల ర్యాలీలతో నామినేషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కాగా, కోదాడలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ బుధవారం భారీ ర్యాలీతో నామినేషన్ వేశారు. భువనగిరిలో నేడు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, రేపు ఆలేరులో ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. నామినేషన్లకు రెండు రోజులు గడువు ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు సిద్ధమవుతున్నారు.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్8(నమస్తే తెలంగాణ)

# నల్లగొండలో కాంగ్రెస్‌కు భారీ షాక్

8లో..

మూకుమ్మడిగా రాజీనామాలు

మాజీ జడ్పీటీసీలు తండు సైదులు గౌడ్, తుమ్మల రాధాలింగస్వామి యాదవ్ బీఆర్ఎస్‌లో చేరిక

అదే బాటలో నల్లగొండ వైస్ ఎంపీపీ పరమేశ్, పలువురు మాజీ ఎంపీటీసీలు

గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

చిట్యాల కౌన్సిలర్ శేపూరి రవీందర్ కూడా బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా అ పార్టీకి రాజీనామా చేశారు. తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, నల్లగొండ మాజీ జడ్పీటీసీ తుమ్మల రాధాలింగస్వామి, నల్లగొండ మండల వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేశ్‌తోపాటు మాజీ ఎంపీటీసీలు, నాయకులు హైదరాబాద్‌లో బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. అలాగే మాజీ జడ్పీటీసీ, చిట్యాల మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ బీజేపీకి రాజీనామా చేసి తన అనుచరులతో మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

– నీలగిరి/ చిట్యాల, నవంబర్ 8



ఓయూ మాజీ వీసీ రామచంద్రం చేతుల మీదుగా ఎంఏ ఇంగ్లిష్‌లో గోల్డ్ మెడల్ అందుకుంటున్న జిన్నె దీప్తి

# ఘనంగా ఎంజీయూ స్నాతకోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్

40 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్, 17 మందికి పీహెచ్‌డీ పట్టాలు అందజేత

మాజీ ఓయూ వీసీ రామచంద్రం హాజరు

విద్యార్థులు ఉన్నత స్థానాలను చేరుకోవాలని గవర్నర్ సూచన

8లో..

అందుబాటులోకి ఆధునిక పరికరాలు, వైద్య సిబ్బంది

550 పడకలతో జిల్లా జనరల్ దవాఖాన

మెడికల్ కళాశాల రాకతో చేరువైన కార్పొరేట్ స్థాయి వైద్యం

కిడ్నీ బాధితులకు ఆపన్నహస్తంలా డయాలసిస్ కేంద్రాలు

క్యాన్సర్ బాధితులకు ప్రత్యేక చికిత్స

పల్లె, బస్తీ దవాఖానల ఏర్పాటుతో తీరిన వ్యయప్రయాసలు

గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రభుత్వ దవాఖానల బలోపేతం

# కార్పొరేట్‌కు దీటుగా సర్కారు వైద్యం

IIIలో..

## తెలంగాణ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. సమైక్య పాలనలో అస్తవ్యస్తంగా మారిన సర్కారు దవాఖానలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసింది. వైద్య పరికరాలను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ డాక్టర్లు, సిబ్బందిని నియమించింది. మారుమూల గ్రామాల్లోనూ వైద్య సేవలను మెరుగుపర్చింది. నేడు ఎక్కడ చూసినా ఓపీ సేవలతోపాటు ఇన్‌పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇక జిల్లా జనరల్ దవాఖాన సరికొత్తగా మారింది. మెడికల్ కళాశాల రావడంతో రోగులకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతున్నది. మాతా శిశుసంరక్షణ, డయాలసిస్, పాలియేటివ్ కేర్ సెంటర్లు బాధితులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. టీ డయాగ్నోస్టిక్ హబ్ అందుబాటులోకి రావడంతో వందకుపైగా వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తున్నారు. పల్లె, బస్తీ దవాఖానల ఏర్పాటుతో ప్రజలకు వ్యయ ప్రయాసలు తగ్గాయి. సర్కారు వైద్యంపై ప్రజలకు పూర్తి విశ్వాసం పెరిగింది. నాడు సర్కారు దవాఖానలు వద్దన్న వారే నేడు ధైర్యంగా వస్తున్నారు.

– నీలగిరి, నవంబర్ 8




నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం